


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,6 సెప్టెంబర్ 2025
8 పేజీలు


# "వైభవంగా ఉపాధ్యాయ దినోత్సవం"





- రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో 87 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు
- సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అపూర్వం
- ఉపాధ్యాయ వృత్తి నోబెల్ వృత్తి
- మంత్రి కందుల దుర్గేశ్, కలెక్టర్ ప్రశాంతి

**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్య బ్యూరో :** స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జిల్లా పాఠశాల విద్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొత్తం 87 మంది ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్స్, స్పెషల్ గ్రేడ్ టీచర్స్, ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు.మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టిన రోజు సందర్భంగాగురుపూజోత్సవం జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. ఒక చలోక్తి ద్వారా సభలో నవ్వులు పూయిస్తూ, "గంట కొడితే ప్రసంగం ఆపే వ్యక్తి ఉపాధ్యాయుడు అయితే, గంట కొట్టినా ప్రసంగం ఆపని వారు రాజకీయ నాయకులు"అనిపేర్కొన్నారు.సమాజం ఉన్నతంగా ఎదిగేలా ఉపాధ్యాయులు తమ బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. గురువులను కించపరిచే భాషవాడరాదని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి దిశగా సాగుతోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ఒక వ్యక్తి సాధనతో ఎలాంటి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చో సర్వేపల్లి రాధాకృష్ణ ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నోబెల్ వృత్తి అని పేర్కొన్నారు. "మన జీవితాన్ని ప్రభావితంచేసేవ్యక్తి ఉపాధ్యాయుడే, అందులో ఎటువంటి సందేహం లేదు" అని అన్నారు. ఈ సందర్భంగా మరో గొప్ప వ్యక్తిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, "అబ్దుల్ కలాం కూడా ఒక ఆదర్శ ఉపాధ్యాయుడే. ఆయన తన జీవితమంతా విద్యార్థుల కోసం అంకితం చేశారు" అని అన్నారు. విద్యార్థులజీవితాల్లో ఉపాధ్యాయుల ప్రభావం ఎప్పటికీ నిలిచిపోతుందని, వారు బోధించే అంశాలు తెలిసో తెలియకో జీవితంపై చెరగని ముద్ర వేస్తాయనిఅన్నారు."నేను కూడా ఒకటీచర్ బిడ్డనేగర్వంగా చెబుతున్నాను" అంటూ ప్రసంగం ముగించారు.సభాధ్యక్షులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ,మాజీరాష్ట్రపతి సర్వేపల్లిరాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. తల్లిదండ్రులు తర్వాత పిల్లల

- తరువాయి 2లో..

# జామియా మస్జీద్ అభివృద్ధికి కృషి

**- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడనగరంలో ప్రసిద్ధి చెందిన జామియా మస్జీద్ (పెద్ద మసీద్) అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఈద్ మీలాదున్నబీ వేడుకల్లో భాగంగా ఎంపి ఉదయ్ శ్రీనివాస్ జామియా మస్జీద్‌కు విచ్చేసారు, సందర్భంగా మహమ్మద్ ప్రవక్త 1500జయంతి సందర్భంగా ముస్లిం మత పెద్దల సమక్షంలో కేక్ కట్ చేసి,

- తరువాయి 2లో..

# ఎమ్మెల్యే శిరీష దేవి దృష్టికి మండల సమస్యలు



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** రంప చోడవరం ఎంఎల్ఏ మిరియాల శిరీష భాస్కర్ అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలవరం విలీన మండలాలలో గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో, గ్రామాలలో పర్యటించి గోదావరి వరద బాధితులను పరామర్శించి, ఓదార్చి వారికి ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయం అందేలా చేస్తానని భరోసా కల్పించడం జరిగింది.ఎ టపాక మండల సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు, పాటి చలపతి, తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్, టీడీపీ సీనియర్

- తరువాయి 2లో..

# జీఎస్టీ స్లాబుల సరళీకరణ పర్యాటక, సినిమా రంగాలకు ఊతం

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- జీఎస్టీ సంస్కరణలతో తక్కువ ధరల్లో వినోదం.. పర్యాటక, సినిమా రంగాల బలోపేతానికి దోహదపడుతందన్న మంత్రి దుర్గేష్
- బడ్జెట్ ట్రావెలర్, డొమెస్టిక్ టూరిజంలకు ప్రోత్సాహం లభిస్తుందన్న మంత్రి
- సినిమా ప్రొడక్షన్ సేవలన్నీ18% శ్లాబ్ పరిధిలోకి వస్తాయని, ఇది నిర్మాతలకు ఆర్థికంగా మేలు చేస్తుందని స్పష్టం
- ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్



**పెరవలి, మేజర్‌న్యూస్ :** దేశంలో పన్ను వ్యవస్థను సులభతరం చేయడంకోసం జీఎస్టీకౌన్సిల్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని రాష్ట్రపర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇప్పటి వరకు అమలులో ఉన్న నాలుగు స్లాబుల (5%, 12%, 18%, 28%) స్థానంలో ఇకపై కేవలం రెండు స్లాబులు-5% మరియు 18% మాత్రమే అమలులోకి వస్తాయని తద్వారా ప్రజలకు నేరుగా లాభం కలగనుందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా సేవా ఆధారితరంగాలైన పర్యాటక, సినిమాటోగ్రఫీ రంగాలపై ప్రభావం పడనుందన్నారు. వీటికి టాక్స్ తగ్గితే ఉపాధి పెరుగుతుంది. స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. ప్రత్యేకించి హోటల్ రూమ్ టారిఫ్‌లు రూ.7,500 లోపు ఉన్న వాటిపై పన్ను 12%నుండి 5%కు తగ్గింపు ఉంటుందన్నారు. ఎకానమీ క్లాస్ విమాన టికెట్లపై జీఎస్టీ 12% నుండి 5%కు తగ్గింపు ఉంటుందని,

- తరువాయి 2లో..

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ప్రత్యేక స్థానం

- ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర
- కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** సమాజంలో ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయవృత్తి ఉత్తమమైనదని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో శుక్రవారం కాకినాడ జేఎన్టీయూ అల్లూమ్ని ఆడిటోరియంలో గురుపూజోత్సవం-2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ సభ్యులు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం,కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ట్రైనీ కలెక్టర్ మానీషా హాజరై,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరుచుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా

- తరువాయి 2లో..

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ప్రత్యేక స్థానం

**మొదటిపేజి తరువాయి**

ఎంపికైన70మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.సభను ఉద్దేశించి జిల్లాకలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..కాకినాడ జిల్లాలోని ఉపాధ్యాయు లందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ప్రత్యేక స్థానం ఉందనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కాకినాడ జిల్లాలో గడిచిన విద్య సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి ప్రధమ స్థానం సంపాదించడం మనందరికీ గర్వకారణం అన్నారు. డీఎస్సీ పరీక్షలు నిర్వహణ, ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియ, 117 జీవో, ఎన్రోల్మెంట్ ఇలా ప్రతి పనిని ప్రణాళిక ప్రకారం చేపట్టారని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. తన చిన్ననాటి వయసులో ఆగస్టు 15, జనవరి 26, సెప్టెంబర్ 5 తేదీలలో తన కుటుంబంలో ఒక పండగ వాతావరణం నెలకొనేదని అన్నారు. తన తొలి గురువు తన తల్లి అని, చివరి గురువు తన తండ్రి అని జిల్లా కలెక్టర్ తన కుటుంబ జీవితాన్ని గుర్తు చేసుకున్నారు. తాను ఈ స్థాయికి వచ్చేందుకు తనను ప్రోత్సహించి, సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయులందరికీ ఆయన ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

శాసనమండలి సభ్యులు కర్రీ పద్మశ్రీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఈ సమాజానికి మూల స్తంభాల వంటి వారిని మానవుని జీవితాలు మంచి స్థాయికి చేరుకోవాలన్న.. సమాజంలో మార్పు తీసుకురావాలన్న ఉపాధ్యాయులకే సాధ్యపడుతుందని ఆమె తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ.. సమాజ ఉన్నతికి పాటుపడుతున్న ఉపాధ్యాయులందరూ ఉత్తమ గురువులేనని ఆయన పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి ప్రకారం గురువులను దైవంతో సమానంగా భావిస్తామన్నారు.

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగం బలోపేతానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ఆయన తెలిపారు.కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2025లో నిర్వహించిన డీఎస్సీ పరీక్షల ద్వారా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 1250 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రాష్ట్ర చరిత్రలో అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నరాజప్ప తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ ఐదున దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జున, డీవైఈవోలు, ఎంఈవోలు, ఉపాధ్యాయ యూనియన్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శిరీష దేవి దృష్టికి మండల సమస్యలు

**మొదటిపేజి తరువాయి**

నాయకులు పుట్టి రమేష్ బాబు, ఐటీడీపీ ఇంచార్జి బాచినేని శ్రీకాంత్‌లు వి.ఆర్.పురం మండలం వడ్డిగూడెం గ్రామంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఎటపాక మండల సమస్యలను వివరించడం జరిగింది. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి స్పందించి మండల సమస్యలపై దృష్టి పెట్టడం జరుగుతుంది అని,త్వరలోనే సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దాంతో మండల ప్రజల తరుపున టీడీపీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# కూనవరం మండలంలో వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**కూనవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి కూనవరం మండలం ఉదయభాస్కర కాలనీలోని రిహాబులేషన్ సెంటర్ లో ఉన్న వరద బాధితులను సందర్శించారు. వారికి ఉన్న సమస్యలను తెలుసుకొని వారికి తక్షణమే రెవెన్యూ అధికారులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలియజేయడం జరిగింది. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత ఉదయ భాస్కర కాలనీ వారికి మట్టి రోడ్లు మంజూరు చేస్తానని పోలవరం ముంపులో నిర్వాసితులకు తాడువాయి గ్రామంలో వేగవంతంగా స్థలాలు కేటాయించిన వారికి ఇల్లను నిర్మిస్తానని తెలియజేయడం జరిగింది అలాగే మీకు ఏ కష్టం వచ్చినా నేను ముందుండి మీకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని హామీ ఇవ్వడం జరిగింది. పోలవరం విషయంలో చంద్రబాబు నాయుడుతో మాట్లాడి మీకు న్యాయం జరిగేటట్టుగా చూస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బరపాటి ప్రకాష్ రావు అరకు పార్లమెంటు అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు గ్రామ కమిటీ అధ్యక్షులు హెచ్చు రవి, చెలికాని ఉమామహేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు హెచ్ రాము, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాడేసుల ప్రేమ్ చందు కూనవరం సర్పంచి హేమంత్ కూనవరం మాజీ సర్పంచి కట్టం సునీత గడ్డిపాటి ప్రసాద్ గడేసుల రంజిత్ కుమార్ జనసేన అధ్యక్షులు దాసరి నరేంద్ర వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు మహిళ నాయకురాలు చెలికాని వెంకటలక్ష్మి బూతు ఇన్చార్జి ఎడ్ల రాంబాబు, బూతు ఇన్చార్జి కట్టం రమేష్ లంబు వాసు బండారు శివయ్య చదలవాడ శివ, డీకొండ శేఖర్, కూటమి నాయకులు, వరద బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# చోరీ సొత్తు స్వాధీనం - బాధితులకు అప్పగింత

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** గత 2024 సంవత్సరంలో పిఠాపురం స్థానిక కుంతీ మాధవ స్వామి గుడి సమీపంలో చోరీకి గురైన సుమారు 80 గ్రాముల బంగారు ఆభరణాలను పిఠాపురం పోలీసులు స్వాధీనం చేసుకుని బాధితులకు శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సిఐ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో 14 సెప్టెంబర్ 2024 న నమోదైన బంగారు ఆభరణాల చోరీ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు.

కేసు దర్యాప్తులో భాగంగా... అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి తమకు రాబడిన సమాచారం ప్రకారం... చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులు అనగా... ఆచంట సోమరాజు, సుమంత్







అనువారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 80 గ్రాములు ( రెండు లక్షల పదివేల రూపాయల విలువ గల) బంగారు ఆభరణాలను రికవరీ చేయడం జరిగిందని, కోర్టు వారి ఆదేశాల ప్రకారం ఫిర్యాదుదారురాలైన కృష్ణవేణి అను ఆమెకు బంగారు ఆభరణాలను అప్పగించడం జరిగిందన్నారు. తమ బంగారు ఆభరణాలు రికవరీ చేయడంలో విశేష కృషిచేసిన పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ కు మరియు పిఠాపురం పట్టణ ఎస్సై వి. మణికుమార్ కు బాధితులు మరియు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ పూలమాలలు వేసి దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కేసు దర్యాప్తులో కష్టించి పనిచేసిన ప్రతి ఒక్క పోలీస్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# "వైభవంగా ఉపాధ్యాయ దినోత్సవం"

**మొదటిపేజి తరువాయి**

జీవితాలను మలిచే గొప్పవారు ఉపాధ్యాయులని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ ఉందని తెలిపారు.ఈ సందర్భంగా లాలా చెరువు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని జుహితా కామన్వెల్త్ గేమ్స్‌లో 69 కేజీ విభాగంలో 96 కేజీలు బరువెత్తి గోల్డ్ మెడల్ సాధించడాన్ని ప్రస్తావించారు.

ఆమెను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఒలింపిక్ పతకాన్ని సాధించే అవకాశంఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, "మేమందరం మీ విద్యార్థులమే" అంటూ ఉపాధ్యాయులకు నమస్కారాలుతెలిపారు. ఉపాధ్యాయులు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్నారని అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్వదేశీ వస్తువులు వాడాలని పిలుపునిచ్చారు.

అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఆధ్యాత్మిక గురువుల నుంచి ఆధునిక బోధకుల వరకు అందరూ పూజనీయులని అన్నారు. విద్యావిధానంలో సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

భారతీయ సంస్కృతి, వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, ఉత్తర్వులను అమలు చేయడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు విజ్ఞానంతో పాటు విలువలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ శాసనసభ్యులు, ఆదిరెడ్డి శ్రీనివాస్, శాసనమండలి స భ్యులు, సోము వీర్రాజు, అనపర్తి శాసనసభ్యులు, నల్ల మిల్లి రామకృష్ణారెడ్డి, జాయింట్ కలెక్టర్ మేగా స్వరూప్, ఆర్టీవో ఆర్.కృష్ణనాయక్ కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, అడిషినల్ ఎస్పీ సుబ్బరాజు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్ సుభాషిణి,జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవ రావు, శాప్ డైరెక్టర్ రవీంద్రనాథ్, అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్ కుమార్, రూరల్ ఎమ్ ఈ వో. తులసి దాస్, తదితరులు పాల్గొన్నారు.

# జామియా మస్జిద్ అభివృద్ధికి కృషి

**మొదటిపేజి తరువాయి**

స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపి ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును కోరుకునే ముస్లింలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని, ముస్లిం మత పెద్దల విజ్ఞప్తి మేరకు ఎంపీలాడ్స్ నిధులతో ప్రాచీన పెద్ద మసీద్‌ను అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈకార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఏజాజుద్దీన్, ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ అఫిలియేటెడ్ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి. హబీబ్ బాషా, ఇమామ్ అబ్దుల్ రజాక్ రిజ్వీ, కమిటీ సభ్యులు జుబేర్, సలీమ్, రబానీ, అజీజ్, జిలానీ, రహీం తదితరులు పాల్గొన్నారు .

# జీఎస్టీ స్లాబుల సరళీకరణ పర్యాటక, సినిమా రంగాలకు ఊతం

**మొదటిపేజి తరువాయి**

అదే విధంగా రెస్టారెంట్ బిల్లులపై పన్ను కూడా 12%-18% నుండి 5%కి తగ్గించబడుతుందన్నారు. అంతేగాక బడ్జెట్ ట్రావెలర్, డొమెస్టిక్ టూరిజంలకు ప్రోత్సాహం లభిస్తుందని వెల్లడించారు. సినిమా రంగం విషయానికి వస్తే సినిమా టికెట్లు రూ.100 లోపు ఉంటే 12% జీఎస్టీ రూ.100 పైగా ఉంటే 18% జీఎస్టీ కొనసాగుతుందన్నారుపాత 28% రేటు పూర్తిగా రద్దవుతుందన్నారు. సినిమా ప్రొడక్షన్ సేవలు (డబ్బింగ్ ఎడిటింగ్ విఎఫ్ఎక్స్) అన్నీ 18% శ్లాబ్ పరిధిలోకి లోకి వస్తాయని, ఇది నిర్మాతలకు ఆర్థికంగా మేలు చేస్తుందని స్పష్టం చేశారు.

ఈ జీఎస్టీ సంస్కరణలు సాధారణ ప్రజలకు చవకైన ప్రయాణం, తక్కువ ధరల్లో వినోదం కలిగించడమే కాకుండా, పర్యాటక రంగం, సినిమా రంగం బలోపేతం కావడానికి దోహదం చేస్తాయని వివరించారు.

అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చే సంస్కరణలు తెచ్చిన ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అభినందనలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అగ్రస్థానానికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మార్పులు "సులభ పన్ను - బలమైన ఆర్థిక వ్యవస్థ" లక్ష్యాన్ని చేరుకునే దిశగా పెద్ద అడుగుగా నిలుస్తాయని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో ఘనంగా గురువుల దినోత్సవం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ 5 సెప్టెంబర్ 2025న మదురానగర్, కాకినాడలోని ప్రజా విద్యాలయంలో గురువుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ రోజు భారతదేశ ద్వితీయ రాష్ట్రపతి, తాత్త్వికుడు, పండితుడు మరియు విద్యాసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని స్మరించుకునే రోజుగా జరుపుకుంటారు. క్లబ్ అధ్యక్షుడు అలై. యాళ్ళ రత్నరావు క్లబ్ సభ్యులతో కలిసి ప్రముఖ గురువులను సన్మానించారు. సన్మానించబడిన వారు – బోడపాటి నాగేశ్వరరావు, కుమారి. సరిపెల్ల సాయిలక్ష్మి, అలై. నిమ్మకాయల వెంకటేశ్వరరావు, అలై. మల్లాడి ఈశ్వరి. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు అలై. యాళ్ళ రత్నరావు మాట్లాడుతూ "ఈ రోజు మనకు గురువుల అమూల్యమైన సేవలు, మార్గనిర్దేశం మరియు అంకితభావాన్ని గుర్తు చేస్తుంది. వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో, దేశ నిర్మాణంలో గురువుల పాత్ర అపూర్వం" అని అన్నారు. ప్రోగ్రాం ఛైర్మన్ అలై. మల్లాడి మనోహర్ వర్మ గురువుల సమాజ నిర్మాణంలో పాత్రను ప్రస్తావించారు. క్లబ్ ఉపాధ్యక్షుడు అలై. యడవిల్లి మురళీధర్ గురువుల నిస్వార్థమైన సేవలను అభినందించారు. పిడిజి అలై. కోవ్వూరి మునిరెడ్డి క్లబ్ మంచి కార్యక్రమాలు నిర్వహిస్తోందని ప్రశంసించారు. సన్మానం అనంతరం అలై. నిమ్మకాయల వెంకటేశ్వరరావు, బోడపాటి నాగేశ్వరరావు, అలై. మల్లాడి ఈశ్వరి (సంగీత ఉపాధ్యాయురాలు), మిస్ సరిపెల్ల సాయి లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. మిస్ సాయి లక్ష్మి మాట్లాడుతూ, తాను ఈ పాఠశాలలో చదివి ఇప్పుడు ఇక్కడే ఉపాధ్యాయురాలిగా పని చేయడం తనకు గర్వకారణమని చెప్పారు. పాఠశాల కరస్పాండెంట్ అలై. వకలంక రామకృష్ణ మాట్లాడుతూ, దాతల సహకారంతో ఈ పాఠశాల నడుస్తోందని, సుమారు 100 మంది విద్యార్థులకు ఉచిత విద్యా బోధనతోపాటు మధ్యాహ్న భోజనం కూడా అందజేస్తున్నామని, ఉపాధ్యాయులకు స్వల్ప వేతనం చెల్లిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు: అలై. కోల వెంకటేశ్వరరావు, అలై. చిట్టూరి వీరవర ప్రసాద్, అలై. కె.శ్రీదేవి, అలై. టి.ఆర్.టాగోర్, అలై. మొహమద్ ఉస్మాన్ షబీర్, అలై. కె.శ్రీలక్ష్మి, అలై. సేతు మాధవ రావు, జోన్ ఛైర్మన్ అలై. డొడ్డి వీరేంద్ర, కోశాధికారి అలై. దామిశెట్టి శ్రీనివాసరావు మరియు స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ అన్నదానానికి జమాల్ ఖాన్ 50 కేజీల బియ్యం వితరణ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పరిధిలో గల నందిగామ గ్రామం నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవంలో భాగంగా అన్నదానానికి గాను ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, చింతూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ నందిగామలో జరగనున్న గణేష్ ఉత్సవ అన్నదానానికి గాను 50 కేజీల బియ్యం శుక్రవారం అందజేశారు. మతసామరస్యం అందరిలో వెల్లివిరియాలని సోదర భావంతో మెలగాలని మానవులంతా ఒకటేనంటూ కులమత బేధాలు లేకుండా జీవించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాచూరు చంద్రశేఖర్, వనపర్తి చిన్ని, పుడపర్తి నాగయ్య, నవీన్, ముక్తేశ్వరరావు పాల్గొన్నారు.

## వినాయకా నమోస్తుతే

– ఘనంగా వినాయకుని లడ్డు ప్రసాదం ఊరేగింపు



**ఆత్రేయపురం,మేజర్న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో వినా యక నవరాత్రి మహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆత్రేయపురం పల్లపు వీధిలో శుక్రవారం విశేష పూజలు జరిగాయి. కుంకుమా ర్చన, హెూమం తదితర కార్యక్రమాలను పండితులు శిష్ట సూర్య కుటుం బరావు ఆధ్వర్యంలో రమణీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవుని వద్ద ఉంచిన లడ్డు ప్రసాదాన్ని సాగిరాజు తేజ వర్మ తదితరులు ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శనివారం స్వామివారి నిమజ్జోత్సవం ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించి లడ్డు ప్రసాదాన్ని అందరికీ పంపిణీ చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సంఘం సమావేశం






– గురుపూజోత్సవం సందర్భంగా పలువురికి సన్మానం

– జిల్లా కార్యవర్గ సభ్యుల ఎన్నిక

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సంఘం కాకినాడ జిల్లా నెలవారి సమావేశం, గురు పూజోత్సవం, కాల పరిమితి ముగిసినందున జిల్లా కార్యావర్గమును ఎన్నుకొను కార్యక్రమాలకు ఎం.వి.వి.స్వామి ఆధ్యక్షతన సమావేశం శుక్రవారం జరిగినది. శాంతి ప్రార్థన ఆనంతరం ఆధ్యక్షులు వారి తొలి పలుకులలో పెండింగ్ సమస్యలన్నింటిని సభ్యుల ముందుంచి ప్రభుత్వం పరిష్కరించే వరకు సంయమనము పాటించవలసినదిగా కోరుతూ రాష్ట్ర సంఘం చేయుచున్న ప్రయత్నాలు విశదీకరించినారు. వాయిస్ ప్రభావితం చేయ కపోతే నాయస్ వినిపించడానికి ప్రయత్నం జరుగుతుందని తెలియచేశారు. సభలో సలహాదారు ఆచంట చుశాయుడు, ఆధ్యక్షులు అప్పారావు, జనరల్ సెక్రెటరీ ఎస్.రామారావు, కె.పి.జగదీశ్వర రావు తదితరులు ఉపాధ్యాయుల గొప్పతనాన్ని చాటి చెప్పి గురువందనం చేసినారు. సభలో సర్వేపల్లి రాధాకృష్ణని స్మరిస్తూ ప్రభోద చేయడం జరిగినది. ఈ సందర్భముగా ఆత్మకూరి రామారావు, విశ్రాంత ప్రిన్సి పాల్, ఆర్.ఎం.సి. కాకినాడ; బొజ్జ శ్రీశైలం, విశ్రాంత హిందీ పండిట్; ఖండవిల్లి వీరభద్రం, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్; మేడిశెట్టి శ్రీరాములు, విశ్రాంత స్కూల్ అసిస్టెంట్‌లను సన్మానించడం జరిగినది. తదుపరి జిల్లా కార్యవర్గ ఎన్నికల నిర్వహణ ఎన్నికల అధికారి, మాజీ జె.ఏ.సి. ఛైర్మన్ ఆచంట రామారాయుడు అమనాయుడు పర్యవేక్షణలో చేపట్టడం జరిగినది. సభ్యుల ఏకగ్రీవ తీర్మాణము, సమర్ధనతో 2025–28 సంవత్సరములకు కాకినాడ జిల్లా కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎం.వి.వి.బి. స్వామి, అసోసియేట్ ఆధ్యక్షులుగా ఎ.అరుణ రేఖా, జనరల్ సెక్రెటరీగా కె.పి.జగదీశ్వరరావు, ట్రెజరర్‌గా పి.నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీగాఏ.భారతిదేవి, గౌరవ సలహాదారుగా ఆచంటరామనాయుడు, గౌరవ ఆధ్యక్షులుగా జి.అప్పారావు ఆదే విధముగా 6 గురు ఉపాధ్యక్షులుగాను, 4 జాయింట్ సెక్రెటరీ గాను, 11 మంది ఇ.సి. మెంబర్లుగా ఏకగ్రీవముగా ఎన్నుకొనుట జరిగినది.

## ఘనంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి మాస కల్యాణోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పండితులు బిక్కవోలు కేశవాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వాడపల్లి పవన్ దీక్షితులు, పెద్దింటి రవికిష్ణ లు కళ్యాణ కార్యక్రమాన్ని రమణీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంకణ ధారణ, వరపూజ, కన్యాదానం, సూత్ర యజ్ఞోపవేదన, తలంబ్రాలు తదితర కార్యక్రమాలను కన్నుల పండువుగా నిర్వహించారు. ఇందులో భాగంగా సుదర్శన హెూమం కార్యక్రమాన్ని కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వందలాదిమంది భక్తులు తరలివచ్చి కార్యక్రమాలను తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామి, అమ్మవార్లకు ఆలయ ఛైర్మన్ పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు, రాజ్యలక్ష్మి దంపతులు, ఆలయ మేనేజర్ గోరింట వినయ్ కుమార్ రాజు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.

## శాంతి, ప్రేమ, ఐక్యత, సామరస్యాలను బోధించిన మహ్మాద్ ప్రవక్త

– శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** యావత్తు మానవాళికి శాంతి, ప్రేమ, ఐక్యత, సామరస్యాలను బోధించిన మహనీయులు మహ్మాద్ ప్రవక్త అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మహ్మాద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని కాకినాడ నగరంలో ముస్లింలు శుక్రవారం ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకను శాంతి ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రమైన నగరంలో జే.రామారావుపేట నుంచి ఉదయం 7 గంటల నుంచి వేలాది మంది ముస్లింలు ఈద్ మిలాద్ నబీ ర్యాలీలతో కల్పనా సెంటర్ వద్దకు చేరుకున్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు మీలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడతూ యావత్తు మానవాళికి శాంతి, ప్రేమ, ఐక్యత, సామరస్యాలను బోధించిన మహనీయులు మహ్మాద్ ప్రవక్త గారిని, ఇస్లాం శాంతిని బోధిస్తుందని, ముహ్మాద్ ప్రవక్త అందించిన శాంతి సందేశం ప్రపంచ మానవాళికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, ముస్లిం నాయకులు ఎం.డి.ఖాన్, ఎం.ఎ.తాజుద్దీన్, ఎస్.కె.రహీమ్, ఎం.డి.ఆన్సర్, ఎం.ఎ.సయిద్, అశ్రీఫ్ అలీ, సయిద్ ఆలీ, అన్వర్, మొహిద్దీన్, మొహమ్మద్, కస్మూర్, పైసల్, జారు, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## చలపతిరావు మాస్టారు సత్కరించిన బిజెపి నాయకులు



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కొత్తపల్లి బిజెపి మండల అధ్యక్షుడు పంపన శేషు ఆధ్వర్యంలో మచ్చిగంటి వెంకట చలపతిరావు, పడగ నరసింహారావు లకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పంపన శేషు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వల్లే ఎంతటి రాజకీయ నాయకులైన, అధికారులైన, మొదలకు ప్రతి ఒక్కరు ఉపాధ్యాయులు చెప్పే చదువు నుంచే ముందుకు వస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రమణం సుబ్రహ్మణ్యం, సిద్ధి రామ్మోహన్ రావు, కడియాల రామానుజన్, మేటసాని వరలక్ష్మి నారాయణ, గౌరీ శంకర్, డి.వి.ఎస్.రాజు, మోహన్ రావు తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో క్వారీలను తక్షణమే మూసివేయాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో రైతులకు నష్టం కలిగిస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తున్న క్వారీలను తక్షణమే మూసివేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు డిమాండ్ చేసారు. రంపచోడవరం మండలం ఫోక్స్‌పేట పంచాయితీ పరిధిలో నర్సాపురం మెటల్ క్వారీపై అధికారులు నిర్లక్ష్యం వీడాలని, నరసాపురం వద్ద నిర్వహిస్తున్న రెండు నల్లరాయి క్వారీల వలన తమ పంట పొలాలకు నష్టం కలుగుతుందని, బాంబ్ బ్లాస్టింగ్ చేయడం వలన ఇళ్ళు ధ్వంసం అవుతున్నాయని నరసాపురం గ్రామానికి చెందిన క్వారీ బాధితులు అనేకసార్లు రంపచోడవరం ఐటీడీఏ పీవోకు, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్, డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ వారికి ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను విమర్శించారు. శుక్రవారం నరసాపురం గ్రామంలో బాధిత గ్రామ ప్రజల నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురంలో రెండు నల్ల రాయి క్వారీలు తప్పుడు మార్గంలో సరైన అనుమతులు లేకుండా నిర్వహించబడుతున్నాయని ఆరోపించారు. పీసా చట్టం ప్రకారం గ్రామ అభివృద్ధికి చెందాల్సిన నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, అంతేకాకుండా ఆ క్వారీల వలన క్వారీ పక్కన ఉన్న రైతులకు నష్టం జరుగుతుందని, బాంబ్ బ్లాస్టింగ్ వలన గ్రామంలో ఇళ్ళు ధ్వంసం అవుతున్నాయని వీటిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలతోపాటు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్, మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్‌కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయినా ఇప్పటివరకు బాధితులకు ఎటువంటి న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. బాధితుల తరపున ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ న్యూఢిల్లీ వారిని ఆశ్రయించడం జరిగిందని, దీనికి స్పందించిన షెడ్యూల్ తెగల కమీషన్ అల్లూరి జిల్లా కలెక్టర్ కు నివేదిక ఇవ్వాలని నోటీసులు పంపించడం జరిగిందని కానీ ఇప్పటివరకు జిల్లా కలెక్టర్, స్థానిక అధికారులు ఆ నోటీసు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. రంపచోడవరం వస్తున్న ఐఏఎస్ అధికారులు అందరూ క్వారీ నిర్వహణదారులకే కొమ్ముకాస్తున్నారు తప్ప క్వారీ వల్ల నష్టపోతున్న రైతులకు, బాధిత ప్రజలకు ఏ రోజు అండగా లేరని ఆయన మండిపడ్డారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి ఫిర్యాదు చేసినప్పుడల్లా విచారణకు ఆదేశిస్తున్నాను అని చెప్పడమే తప్ప ఇప్పటివరకు ఏ ఉన్నతాధికారి నరసాపురం గ్రామంలో క్షేత్రస్థాయి విచారణకు రాలేదన్నారు. సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో రెండుసార్లు ఫిర్యాదు చేసినా బాధితులనే పిలిచి విచారణ చేశారు తప్ప నరసాపురం గ్రామానికి సబ్ కలెక్టర్ రాలేదని ఆయన విమర్శించారు. గతంలో పనిచేసిన సబ్ కలెక్టర్, ప్రస్తుత సబ్ కలెక్టర్ బాధితులు పక్షాన ఎప్పుడు మాట్లాడలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. మీడియాలో క్షేత్రస్థాయిలో జరిగే పరిస్థితులు విపులంగా ప్రచురించినప్పటికీ అధికారుల్లో మాత్రం చలనం లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మార్వో గ్రామస్థాయి విచారణకు వచ్చి పూర్తిస్థాయి గ్రామసభ నిర్వహణ చేయకముందే వెళ్లిపోవడం జరిగిందని, ఆర్ఐ, స్థానిక విఆర్ఓ తప్పుడు పద్ధతిలో విచారణ జరిపి మీ సమస్య పరిష్కారమైంది అంటూ ఫిర్యాదుదారులకు నోటీస్ ఇచ్చి వెళ్ళిపోయారని, ఇది అత్యంత దారుణమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న నరసాపురం నల్లరాయి క్వారీలను నిలుపుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే అధికారుల నిర్లక్ష్యంపై బాధితుల తరపున ఆదివాసీ సంక్షేమ పరిషత్ న్యాయపోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, బాధిత ప్రజలు కోసు దేవి, శ్రీదేవి, కోటం పండమ్మ, పొడియం అరుణకుమారి, సారపు దుర్గ భవానీ, చోడి అనిల్ కుమార్ దొర, కోటం శివకుమార్ దొర పాల్గొన్నారు.

# సచివాలయాల పరిధిలో వాట్సప్ యాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు అవగాహన

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :**ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల 5 లేదా 6 వ తారీఖులలో ఔష్ఘ్ం ఖజూజూ +శీజవతీఋఅఎవ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవల పై సచివాలయ స్థాయిలో అవగాహనా కార్యక్రమములు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కే. శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ఆయా సచివాలయాల పరిధిలో ర్యాలీ నిర్వహించి, ప్రజలకు వాట్సప్ యాప్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రెడ్డి, జగదీష్ తోపాటు పురపాల సంఘ పరిధిలోని 14 వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఆంధ్రకు ఎంతో మేలు

**- ఇంజనీర్ నాగేశ్వరరావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఆంధ్ర రాష్ట్రంతో పాటు దేశానికి బహుళ ప్రయోజనాలు కలుగుతాయని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ విశ్రాంత సీనియర్ ఇంజనీర్ సానా నాగేశ్వరరావు అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం శుక్రవారం సాయంత్రం క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన రోటరీ క్లబ్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా ఇంజనీరింగ్ నాగేశ్వరరావు పాల్గొని పోలవరం బానకచర్ల రివర్ లింక్ ప్రాజెక్ట్ అనే అంశంపై ప్రసంగించారు. గోదావరి వరద వీళ్లను బనకచర్లకు తరలిస్తే తాగునీటితోపాటు సాగునీటికి ఎంతో ఉపయోగ ముంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నదుల అనుసంధాన ప్రక్రియకు ఇది శ్రీకారం చుట్టడానికి వీలు ఉంటుందన్న విషయాన్ని ప్రస్తావిస్తూ రాయలసీమలో ని పెన్నా బేసిన్ కు గోదావరి వరద నీటిని మళ్లించడం ద్వారా కొత్తగా 80 లక్షల మందికి తాగునీరు మూడు లక్షల హెక్టార్లో ఆయుకట్టు కు నీరు అందుతుందని ఆయన వివరించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలములో సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద జలాలను కాపాడేందుకే ఈ ప్రాజెక్టు రూపొందించబడిందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు జిల్లా, ప్రకాశం జిల్లాలకు ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. దీనివల్ల పారిశ్రామిక అభివృద్ధితో పాటు ఉద్యోగ ఉపాధి కల్పనకు దోహద పడుతుందన్న అభిప్రాయాన్ని నాగేశ్వరరావు వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ కు జీవనాడైనా పోలవరం నిర్మాణం వేగంగా జరుగుతోందని దానికి అనుసంధానంగా ఈ ప్రాజెక్టు రావడం వల్ల భవిష్యత్తులో ఆంధ్ర రాష్ట్రం అద్భుతమైన వ్యవసాయ ప్రగతితో పాటు పారిశ్రామి ప్రగతికి మరియు కరువు ప్రాంతాలు సస్యశ్యామలమవుతుందని ఇంజనీర్ నాగేశ్వరరావు అన్నారు. వృధా నీటిని వినియోగం లోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బనకచర్ల ప్రాజెక్టు తప్పక సహకారం అవుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏటా కొన్ని వేల క్యూసెక్కుల నీరు వృధాగా సముద్రంలోకి పోతుందని దానిని వినియోగించుకోవడం పట్ల ఎవరికి అభ్యంతరం ఉన్నదన్న ప్రభుత్వ వాదన సరైనదని అన్నారు. నీటి పరిరక్షణతో పాటు అనేక ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలకు అందించ డానికి సువర్ణ అవకాశంగా ఉంటుందని నాగేశ్వరరావు అన్నారు. పోలవరం నిర్మాణం ప్రతి ఒక్కరు చూడవలసిన ప్రాజెక్ట్ అని జీవితంలో ఇటువంటి అవకాశం మరొకసారి రాదని ఆయన స్పష్టం చేశారు రోటరీ సభ్యులు నీటి పరిరక్షణ పై ప్రజలను ప్రత్యేక అవగాహన పరచాల్సిన కార్యక్రమాలు చేపట్టాల్సిందిగా సూచించారు ప్రస్తుతం ఉన్న నీటిని మనం కేవలం ఒక్క శాతం లోపే వినియోగించుకుంటున్నామని గణాంకాలతో ఆయన వివరించారు లీటర్ వాటర్ బాటిల్ ఖరీదు 20 రూపాయలు ప్రస్తుతం ఉందని దానిని అంచనా వేస్తే సముద్రంలో వృధాగా వెళ్ళిపోతున్న నీటిని లీటర్ల రూపంలో అంచనా వేస్తే ఒక లక్ష 60 వేల కోట్ల విలువైన నీరు వృధాగా సముద్రంలో పోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్.వి.ఎస్. రావు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానా కోశాధికారి ఉదయ్ చక్రవర్తి, కార్యక్రమంలో చిరంజీవి రెడ్డి చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్, కార్యదర్శి అలీమ్, చోడిశెట్టి పద్దరాజు, మాచారెడ్డి బుజ్జి, పరశురాంతోపాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**– ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉపాధి హామీ కూలి బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం కాకినాడ సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుబ్బారావు మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్, మే, జూన్ నెలలో చేసిన ఉపాధి హామీ పనులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఒక రూపాయి కూడా విడుదల చేయలేదని, ఆ రకంగా కోట్లాది రూపాయల బకాయిలు పేరుకుపోయాయని అన్నారు. ఒక్కొక్క కుటుంబానికి పది నుండి పదివేల రూపాయలు కూలీ బకాయి ఉందని దీంతో కూలీలు అనేక ఇబ్బందులు పడుతూ అప్పులు చేసుకుని కుటుంబ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తీసుకొచ్చి కూలీ డబ్బులు ఇప్పించడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. ఒకపక్క అధిక ధరలతో సతమతమవుతున్న కూలీలకు చేసిన పనికి కూడా కూలి రాకపోవడం అన్యాయమని అన్నారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం కూలీలు చేసిన కూలి డబ్బులే ఇప్పించలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉందని విమర్శించారు. వెంటనే ఉపాధి హామీ కూలీ బకాయలు ఇప్పించాలని లేకుంటే ఎక్కడకక్కడ కూలీలని సమీకరించి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు, కే.ఎస్. శ్రీని వాస్, జిల్లా నాయకులు కూరాకుల సింహాచలం, దుప్పి అదృష్టదీ పుడు, రుద్రవరపు భూలోకం, పొట్లకాయల కృష్ణ, ఊబా బుల్లబ్బాయి, కే.రాఘవ, గోడి భాస్కరరావు,జగ్గారావు, పెట్ల లాజరు పాల్గొన్నారు.

## ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు ప్రాధమిక హక్కులు, బాధ్యతలను బోధిస్తూ సమాజహితం వైపు నడిపే గురువుల పాత్ర అనిర్వచనీయం అని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయ ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం టీచర్స్ డే సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులైన అవార్డులు అందుకున్న విశ్రాంతి ఉపాధ్యాయులు కాజులూరు మండలం కోలంక పాఠశాలకు చెందిన పెంకె వెంకటరమణ, పెదపూడి మండలం కుమార్ ప్రియం పాఠశాలకు చెందిన ఎన్. రాఘవరావులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి ఎనలేని గౌరవాన్ని తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును దేశవ్యాప్తంగా టీచర్స్ డేగా జరుపుకుంటామని తెలిపారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆదేశాల మేరకు ఉపాధ్యాయులను సత్కరించి గౌరవించుకోవడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు.

సీనియర్ టీడీపీ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీయలు మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని, ఉపాధ్యాయ వృత్తి నుండి రాధాకృష్ణన్ దేశ రాష్ట్రపతి పదవిని అలంకరించారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలైన విశ్రాంతి ఉపాధ్యాయులు మాట్లాడుతూ సానా సతీష్ బాబు వారి సహచరులు అభిమానులు కార్యాలయ సిబ్బంది ప్రజా సమస్యలపై గొప్పగా స్పందిస్తున్నారని వీరందరి మధ్య తాము సత్కారాన్ని పొందడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాసరావు బున్ని, చింతపల్లి అర్జున్, జున్నూరు బాబ్జి, న్యూటన్ ఆనంద్, డిఆర్‌యుసిసి సభ్యులు అనిల్, బండి నరేంద్ర, కాకరపల్లి చలపతిరావు, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన ఎరువులు సక్రమంగా అందేలా చర్యలు

**– మానిటరింగ్ అధికారులు, ఇంప్లిమెంటింగ్ అధికారుల నియామకం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో ఖరీఫ్– 2025కు రైతులకు అవసరమైన ఎరువులు సక్రమంగా అందేలా చూసేందుకు జిల్లా స్థాయి, మండల స్థాయి మానిటరింగ్ అధికారులను, ఇంప్లిమెంటింగ్ అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఎరువుల సరఫరాపై నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీవో, అగ్రికల్చర్ ఆఫీసర్లు మండల స్థాయిలో కోఆర్డినేషన్ తో పనిచేయాలని, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విఆర్వో, మహిళా పోలీస్ లు సహకారంతో ఎరువుల పంపిణీలో అవసరమైన డాక్యుమెంటేషన్ చేసి సక్రమంగా ఎరువులు అందే విధంగా చూడాలని ఆయన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తహసీల్దార్ ప్రతి ప్రైవేట్ డీలర్ షాపు వద్ద ఒక వీఆర్ఏను నియమించి ఎటువంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. జిల్లా కోపరేటివ్ అధికారి, సీఈవో, పీఏసీఎస్ చివరి రైతు వరకు ఎరువులు అందించే వరకు అన్ని షాపులు 24×7 బేసెస్‌లో షాపులు తెరిచి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ల ద్వారా ప్రతి మండలంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి రైతులకు ఎరువులు సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించిన ఎరువులు బ్లాక్ మార్కెట్ చేసినా తగిన చర్యలు తీసుకోవాలని, ఎరువులు రైతులకు సక్రమంగా అందే విధంగా ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని పేర్కొన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌ఓ, ఎంఏఓ, తహసీల్దార్, ఎంపీడీవో కలిసి మల్టీ డిసిప్లేనరీ టీం ఏర్పాటు చేసి ఈ టీములు ఆకస్మిక ఫీల్డ్ తనిఖీ చేసి షాపులు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను, ప్రైవేటు డీలర్స్ షాపులు పీఏసీఎస్ షాపులు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను తనిఖీ చేసి ఎక్కడ ఎరువులు అవసరమందో అవసరం మేరకు సరఫరా పర్యవేక్షణ చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎవరికైనా ఎరువుల సమస్య ఉన్నట్లయితే జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఫోన్ నెంబర్ –8331056509కు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఈ నెల 06 వ తేదీన 600 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అదే స్టాక్‌ను జిల్లాలో యూరియా అవసరం ఉన్న మండలాలకు ప్రైవేటు డీలర్లు, పీఏసీఎస్ లకు మరియు రైతు సేవ కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎవరైనా యూరియాను బ్లాకు మార్కెటింగ్ లేదా అనధికారికంగా నిల్వచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి హెచ్చరించారు. కాకినాడ జిల్లాలో ఖరీఫ్–2025కు రైతులకు అవసరమైన ఎరువులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచడం జరుగుతుందని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

# అంగన్వాడి సెంటర్‌లో ఘనంగా గురుపూజోత్సవం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గురుపూజోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పలు అంగన్వాడి సెంటర్‌లో గురుపూజ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దానిలో భాగంగా గండేపల్లి మండలం తాళ్లూరు వన్ అంగన్వాడి సెంటర్ నందు అంగన్వాడీ కార్యకర్త వై వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో బాలలతో గురువుల వేషధారణ అలంకరించి గురుపూజోత్సవ ముఖ్య ఉద్దేశము పిల్లలకు అర్థమయ్యే విధంగా తెలియజేశారు.

ముఖ్యంగా ప్రతి ఒక్కరూ సీమను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలి, భూమిని చూసి ఓర్పుకోవడం నేర్చుకోవాలి, మొక్కను చూసి ఎదగడం నేర్చుకోవాలి, ప్రవాహాన్ని చూసి వేగం నేర్చుకోవాలి, ఉపాధ్యాయుని చూసి సుగుణాలు నేర్చుకోవాలి అనే సూక్తులను బాలలతో పాటు పాల్గొన్న పెద్దలకు సైతం తెలియజేశారు. పిల్లలతో గురువుల విద్యా బోధన చెప్పే విధానాన్ని చేయించడం అందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా మనమందరం గురువులకు గురువు సర్వేపల్లి రాధాకృష్ణ ను ఆదర్శంగా తీసుకుని జీవించాలని తెలియజేశారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలతో ఘనంగా వందన సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అలవర్చుకోవాలి

**– ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించే క్రమంలో తమ అధ్యాపకులను దైవంగా భావిస్తూ వారు బోధించే ప్రతి అంశాన్ని అనుసరించి ఆచరించాలని, జీవితపు విలువలు చాటి చెబుతూ విద్యార్థులను ఉన్నత భవిష్యత్ వైపు పయనించేలా చేసే మహోన్నత వ్యక్తి అధ్యాపకులే అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా అనపర్తి ఎమ్ ఎన్ ఆర్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్ ఎన్ ఆర్ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ తాడి సతీష్ రెడ్డి అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, విద్యాసంస్థల ఛైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యాబుద్ధులను నేర్పే గురువుల పట్ల విధేయత కలిగి ఉండాలన్నారు. విద్యతోనే మనిషికి వినయం , గౌరవం లభిస్తాయని, ఉన్నత లక్ష్యాలను సాధించాలనే కల ప్రతి ఒక్కరికి ఉన్నా గురువు సహాయం లేనిదే ఆ కల సాకారం కాదన్నారు. నేటి ఆధునిక పోకడలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా విద్యార్థులు కృషి చేయాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సూచించారు. విద్యాసంస్థల ఛైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని, కళాశాల స్థాయి నుండే జీవిత లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. తమ కళాశాలలో ఉన్నత చదువులు పూర్తి చేసిన విద్యార్థులకు కళాశాల నుండే ఉద్యోగాలకు అర్హత పొందే విధంగా శిక్షణ ఇవ్వడం, వారికి కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు అందించడం, వారి భవిష్యత్ కు భద్రత కల్పించేలా చేయడం ఎమ్ ఎన్ ఆర్ విద్యాసంస్థలు సాధించిన విజయంగా భావిస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ తాడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, కళాశాల ప్రారంభం నుండి నేటి వరకూ ఎంతో మంది విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో స్థిరపడి తమ జీవిత లక్ష్యాలను చేరుకున్నారని ఇది తమకు ఆనందంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ వహిస్తూ విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా వారికి ఉజ్వల భవిష్యత్ అందించాలనే తమ విద్యాసంస్థల లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. అంతకు ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

# కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం కొర్లపాటి వారిపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని చిక్కాల శ్యామల కుమారి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. డిఈఓ సలీం భాషా, డిఆర్‌ఓ కే.మాధవి, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి పాల్గొన్న ఈ కార్యక్రమంలో పాఠశాల పరిధిలో విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించి విద్యార్థుల సంఖ్య రెట్టింపు చేయడంలో కృషి చేసినందుకు, స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించి వరద బాధితులకు విరాళాలు సేకరించి సహాయం చేయడంలో తోడ్పడ్డారు. దాతల సహకారంతో విద్యార్థులకు అవసరమైన వైట్ యూనిఫామ్స్, నోట్ బుక్స్ వగైరాలు అందించటంలో కృషి చేసినందు కుగాను ఈ పురస్కారంను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎం.పీ. పి. దొమ్మేటి వెంకటేశ్వర రావు, ఎంపిడివో ఏ.పి.ఎల్.నరసింహం, ఎంఈఓలు కే.వెంకటేశ్వర్ల రావు, మోకా ప్రకాష్, పలువురు ఉపాధ్యాయులు, మరియు వివిధ నాయకులు అభినందించిన వారిలో ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**– సిడిపిఓ పూర్ణిమను సన్మానించిన అంగన్వాడీ టీచర్లు**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్:** జగ్గంపేట, కిర్లంపూడి,గండేపల్లి మండలల్లో ఉన్నా అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జగ్గంపేట సీడీపీఓ వీ.పూర్ణిమ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గంపేటలో నిర్వహించిన కార్యక్రమానికి జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణి బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా చిన్నారు లచే కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి, సిడిపిఓ పూర్ణిమకి అంగ న్వాడి టీచర్లు ఘనంగా పూలు, శాలువాతో సన్మానించారు. అనం తరం వారు మాట్లాడుతూ మొట్టమొదటిగా చిన్నారులు అంగన్వాడి కేంద్రాల్లోనే అభ్యాసిస్తారని పిల్లలకు భవిష్యత్తు అంగన్వాడి టీచర్ బాధ్యత ఉందని అన్నారు. మొదటి మెట్టు అంగన్వాడి కేంద్రం నుండే చిన్నారు లకు అభ్యాసం ప్రారంభం అవుతుందని,చిన్నారుల భవిష్యత్తు అంగన్వాడి టీచర్లు తీర్చిదిద్దాలని, మరి ముఖ్యంగా టీచర్లు సమయపాలన పాటించాలన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు.దేవరపల్లి రామ్మూర్తి, సాయి సూపర్వైజర్లు అమ్మాజీ, సునీత, బుసమ్మ, కరీమున్నిసా, చందకళ వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## చెడుని విడనాడి మనిషిని సన్మార్గంలో నడిపించిన మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణ యోగ్యం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** వక్ఫ్ బోర్డ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్ ఏ గఫూర్ మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు పురస్కరించుకొని, కాకినాడ జిల్లా, నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో సున్ని జామియా మసీద్ ఆధ్వర్యంలో మిలాన్ ఉన్ నబీ వేడుకల సందర్భంగా శుక్రవారం ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డ్ తూర్పుగోదావరి జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్ఏ గఫూర్ మాట్లాడుతూ చెడుని విడనాడి మనిషి సన్మార్గంలో నడిపించిన మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణ యోగ్యమన్నారు. అంతేకాకుండా ప్రపంచంలో శాంతి పూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని కూడా పేర్కొన్నారు. అదేవిధంగా సర్వ మానవ ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు వక్ఫ్ బోర్డ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ అధ్యక్షులు, సున్నీ జామియా మసీద్ గౌరవ అధ్యక్షులు ఎస్ ఏ గఫూర్, షేక్ మొహిద్దీన్, మహమ్మద్ కాజా, షేక్ సలీం, షేక్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరి ధర... అదరహో

**– పండుగల సీజన్ మొదలవ్వడంతో పైపైకి కొబ్బరి ధర**
**– కూల్ డ్రింకులపై జిఎస్టి పెరగబోతున్నందున రాబోయే కాలంలో మరింత ధర పెరిగే సూచన**



**పెరవలి, మేజర్ న్యూస్ :** గత మూడు సంవత్సరాలుగా కొబ్బరి వ్యాపారస్తులకు నష్టాలు మిగిల్చిన కొబ్బరి ధర ప్రస్తుతం అదరహో అనే స్థాయిలో పెరిగింది. పండుగల సీజన్ ప్రారంభం అవ్వడంతో దేశవ్యాప్తంగా కొబ్బరి వినియోగం పెరిగిందని అందువల్ల కొబ్బరికాయల ధర పెరుగుతుందని పెరవలి మండలంలోని స్థానిక కొబ్బరి వ్యాపారులు అంటున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూల్ డ్రింక్ లపై జిఎస్టి పెంచుతున్నారు అనే ఉన్నారని వార్తలు కూడా కొబ్బరికాయలు ధరలు పెరగడానికి కారణం కావచ్చు అని రైతులు అంటున్నారు. పచ్చి కొబ్బరికాయలకు మునుపెన్నడూ లేనంతగా ధర వచ్చింది. కొబ్బరి కాయల మార్కెట్ చరిత్రలో ఇది అరుదైన రికార్డుగా చెబుతున్నారు. మూడు రోజుల క్రితం వరకు వెయ్యి కాయల ధర రూ.22 వేలు ఉండగా ఇప్పుడు రూ.24 వేల నుంచి రూ.25 వేల రూపాయలకు చేరింది. పెరవలి మండల వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా కొబ్బరి ధర ఆశాజనకంగా లేకపోవడంతో చాలామంది రైతులు కొబ్బరి తోటల సంరక్షణపై అశ్రద్ధ చేసి అంతర్పంటగా కోకో, వక్క వంటి వాణిజ్య పంటలు పై శ్రద్ధ పెట్టి కొబ్బరి తోటలను నిర్లక్ష్యం చేశారు. పైగా వాతావరణ పరిస్థితులు వాళ్ళ కూడా కొబ్బరి దిగుబడి చాలా తగ్గింది. అయితే ఇటీవల వేసవికాలంలో అల్పపేడణాలవల్ల అధిక వర్షాలు పడటం వల్ల కొబ్బరి పింధులు రాలకం తగ్గి కొబ్బరి ఉత్పత్తి పెరిగింది. ఉత్పత్తికి తోడు ధర కూడా పెరగడంతో పెరవలి మండలంలోని కొబ్బరి రైతులు చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొబ్బరి కాయల సైజులను బట్టి ప్రాంతాలను బట్టి కొందరు వ్యాపారులు పెరిగిన మార్కెట్ ధరలకు అనుగుణంగా కొనుగోలు చేస్తున్నారు. కాయల పరిమాణం, నాణ్యత, బరువును బట్టి కొన్ని ప్రాంతాల్లో వెయ్యి పచ్చికాయలు రూ.25 వేలకు చేరువలో ఉన్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఈ నెలలో కాయల పరిమాణం ఆశాజనకంగా ఉంటుంది. వచ్చే నెలలో బాగా తగ్గిపోయి చిన్నవి వస్తాయి. దీంతో వర్తకులు రైతుల వద్ద నుంచి ఇప్పుడే పెద్దఎత్తున కొని నిల్వ చేసుకుంటున్నారు. రానున్న పండుగల సీజన్ దీపావళి, దసరాకు మంచి ధర వస్తుందని కొబ్బరి వ్యాపారులు ఆశిస్తున్నారు. అయితే ఇప్పటి వాతావరణ పరిస్థితులు కొద్దిగా మారటం వల్ల కొబ్బరి కాయల దిగుబడులు గతంలో ఎకరాకు వెయ్యి కాయలు వస్తే ఇప్పుడు కొంత మేరకు తగ్గి తాత్కాలిక కొరత ఏర్పడింది. దీంతో రోజుల వ్యవధిలోనే ధరలో పెరుగుదల కనిపిస్తోంది. పొరుగు రాష్ట్రాలతో పాటు ఏపీలోని పలు జిల్లాలకు ఎగుమతులు జోరందుకున్నాయి.

కొబ్బరికాయలు ధరలు పెరుగుతున్నాయని వార్తలు రావడంతో దేవాలయాలు వద్ద కొబ్బరి కాయలు అమ్మేవారు కొబ్బరికాయ రేటు అమాంతంగా పెంచి కాయ 30 రూపాయలు 40 రూపాయలు తీసుకోవటంతో భక్తులు గగ్గోలు పెడుతున్నారు. ఏది ఏమైనా గత రెండు మూడు సంవత్సరాలుగా కొబ్బరి ధర ఆశాజనకంగా లేకపోవడంతో దిగాలుగా ఉన్న కొబ్బరి రైతులకు మంచి రోజులు వచ్చినట్టేనని పెరవలి మండల వ్యాప్తంగా కొబ్బరి రైతులు, కొబ్బరి వ్యాపారస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# డివివి ఎస్ఎన్ రెడ్డి సేవలు అభినందనీయం



**అనపర్తి, మేజర్ న్యూస్ :** భారతీయ జీవిత బీమా సంస్థ పాలసీలను ప్రచారం చేసి తద్వారా పాలసీదారులగా చేర్పించడంలో నాలుగు దశాబ్దాలుగా వివిధ హోదాలలో ద్వారంపూడి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి( డి .వి . వి.ఎస్ .ఎన్ .రెడ్డి) అందించిన సేవలు అభినందనీయమని రాజమహేంద్రవరం డివిజన్ ఎల్ఐసి ప్రోడక్ట్ మేనేజర్ సురేష్ ప్రశంసించారు. గురుపూజోత్సవ సందర్భంగా డి వి ఎస్ ఎన్ రెడ్డి ఏజెంట్లు ఆధ్వర్యంలో ఘనంగా సత్కార కార్యక్రమం జరిగింది. విద్యావంతులైన అనేక మంది యువకులను ఎల్ఐసి ఏజెంట్లుగా నియమించి తద్వారా వారి జీవితాలలో వెలుగు నింపారని ఎల్ఐసి సీనియర్ ఏజెంట్ పులగం వెంకటరెడ్డి కొనియాడారు,ఎల్ఐసి సంస్థ నిబంధనకు అనుగుణంగా ఏజెంట్లను సమన్వయపరిచిపాలసీదారులుగా చేర్పించడంలో డివి విఎస్ఎన్ రెడ్డి చేసిన కృషి పలువురుకు స్ఫూర్తిగా నిలిచిందని బ్రాంచ్ మేనేజర్ గౌరీ కిషోర్ అన్నారు.

గురుపూజోత్సవ సందర్భంగా తొలుత ఎల్ఐసి అసోసియేట్ డివిఎస్ఎన్ రెడ్డిని ప్రోడక్ట్ మేనేజర్ సురేష్, బ్రాంచ్ మేనేజర్ గౌరీ కిషోర్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ జగన్ మోహన్ రావు సాలువ కప్పి పుష్పమాలవేసి ఘనంగా సత్కరించారు. చైర్మన్ క్లబ్ నెంబర్ పులగం వెంకట రెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి, ఏజెంట్లు పీవీ భాస్కరరావు, గొలుగూరి గౌతమి, కె ఆర్ కె రెడ్డి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసిత పేదల భూములపై జండాలు పాతడాన్ని ఆపించండి

**– ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి బిజెపి వినతి పత్రం**




**కూనవరం, మేజర్ న్యూస్ :** మండలాల్లో గత నెల రోజులుగా సిపిఎం గిరిజన సంఘం నిర్వాసిత గిరిజనేతుల పేదల భూములపై జండాలు గుచ్చి భయభ్రాంతులు చేస్తూ పూర్తి నష్టపరిహారం రానటువంటి పేదలపై కక్షపూరితంగా సిపిఎం వ్యవహరిస్తున్న తీరును అరికట్టాలని, బ్యాక్ వాటర్ వచ్చేంతవరకు వారిని స్వేచ్ఛగా జీవించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు దృష్టికి, తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరుతూ వరద పర్యటన సందర్భంగా విఆర్.పురం మండలానికి వచ్చేసిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి భారతీయ జనతా పార్టీ, మరియు స్థానిక బాధ్యత రైతులు కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించాము. ఈ సందర్భంగా స్థానికంగా నిర్వాసిత గిరిజనేతర పేద రైతులు పడుతున్న బాధలు వివరించడం జరిగింది. ఆనాడు గత ప్రభుత్వం పోలవరం బ్యాక్ వాటర్ వచ్చేంతవరకు నిర్వాసితులు తమ భూములు కొనసాగు వచ్చు అని గుర్తు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తెలిపాము. కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా ప్యాకేజీ రాని రైతులు అభద్రతాభావనికి గురవుతున్నారని సిపిఎం వారికి నచ్చని వారిని భూస్వాములుగా చిత్రకరిస్తున్నారని ఈ ప్రాంతంలో భూస్వాములు ఎవరూ లేరు అని ఎమ్మెల్యే దృష్టికి తెలిపారు. వ్యవసాయ తరుణంలో ప్రస్తుత పరిస్థితులు వలన వ్యవసాయ పెట్టుబడును కూడా రాకుండా అడ్డుకుంటున్నారని వేరే ప్రాంతాలలో పునరావాసం కొంతమంది ఇక్కడ ఎటువంటి పునరావసం పొందని భూములలో జెండాను గుచ్చుతున్నారని రాజకీయ దురుద్దేశంతో కక్షపూరితంగా వారు చేస్తున్న వివరాలను ఎమ్మెల్యే దృష్టికి తెలిపారు. ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అందరికీ న్యాయం చేస్తుందని ఈ విషయాన్ని తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ఉన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా వై.మేఘ స్వరూప్ బాధ్యతలు స్వీకరణ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా వై.మేఘ స్వరూప్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాజమహేంద్రవరం బొమ్మూరు కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో వేదమంత్రోచ్చరణల నడుమ శుక్రవారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అభినందనలు తెలుపుతూ “జిల్లా పరిపాలనలో జాయింట్ కలెక్టర్ పాత్ర చాలా కీలకం అన్నారు. అభివృద్ధి మరియు సంక్షేమ రంగాలలో జిల్లానీ ప్రగతి పథంలో నడిపే దిశలో అన్ని శాఖలతో సమన్వయం కీలకం అన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో ప్రభుత్వ పథకాలు, ప్రజా సేవలు సమర్థవంతంగా అమలు చేయడానికి ఆయన తన వంతు కృషి చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కలిసికట్టుగా అడుగులు వేయాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో తన వంతు కృషి చేస్తానని, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో డిఆర్ఓ సీతారామమూర్తి, ఏవో అలీ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఏడి సర్వే బి. లక్ష్మీనారాయణ, డి ఐ పీఆర్వో కె లక్ష్మీ నారాయణ, డివిజనల్ పీఆర్వో లక్ష్మణా చార్యులు, కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్, సిబ్బంది నూతన జాయింట్ కలెక్టర్‌కు స్వాగతం పలికారు.

జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ – ప్రొఫైల్
సివిల్ సర్వీసెస్: 2020 పరీక్షలో 31వ ర్యాంకు సాధించారు
బ్యాచ్: ×ూూ – 2021 విధుల్లో 5.12.2021లో చేరడం జరిగింది.
విద్యాభ్యాసం:స్కూలింగ్ – కేంద్ర విద్యాలయ, గూటి (అనంతపురం జిల్లా)బి.టెక్ – ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, IIT-BHU, వారణాసి తొలి పోస్టింగ్ మున్సిపల్‌కమిషనర్, అనంతపురం సబ్ కలెక్టర్, మదనపల్లె

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయని అవార్డు అందుకున్న కల్లూరి దుర్గాదేవి

**– జిల్లా కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా అవార్డు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీ శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి ఆనం కళా కేంద్రంలో కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా పెరవలి మండలానికి చెందిన ఉపాధ్యాయురాలు కల్లూరి దుర్గాదేవి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి శివారు లంక మాలపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయనిగా పనిచేయుచున్నారు.

## కూనవరం ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులు నియమించాలని వినతి పత్రం అందించిన కూనవరం సర్పంచ్



**కూనవరం, మేజర్ న్యూస్ :** ముంపుకి గురైన ప్రాంతాన్ని పరామర్శించుటకు వచ్చిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ని కలిసి కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్సును భర్తీ చేయాలని వినతిపత్రం అందించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల వల్ల అనేకమంది జ్వరం బారిన పడుతున్నారు. కానీ కూనవరం పిహెచ్సి నందు ఇద్దరు డాక్టర్లు ఉన్నారు కానీ ఒక ఫార్మసిస్ట్, ఒక ల్యాబ్ టెక్నీషియన్ మాత్రమే ఉన్నందున ఎక్కువమందికి వైద్యం అందించలేకపోతున్నామని డాక్టర్ తెలిపారు. కావున దాన్ని దృష్టిలో ఉంచుకొని కూనవరం పిహెచ్సి నందు ఖాళీగా ఉండి భర్తీ చేయని స్టాఫ్ నర్సుల నియామకం జరగాలని ఎమ్మెల్యేకి అందజేసిన కూనవరం సర్పంచ్ హేమంత్, జనసేన పార్టీ అధ్యక్షులు దాసరి నరేంద్ర, బద్రి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం

– గ్రామపుర వీధుల్లో కమిటీ కుర్రోళ్ళు గణేష్ యూత్ సందడి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పక్కన పోలీసులు, కమిటీ కుర్రోల గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడు తొమ్మిది రోజులపాటు భక్తులుచే పూజలు అందుకొని 10వ రోజు శోభాయా మానంగా సింగంపల్లి కాలువలోనిమజ్జనం జరిగింది. స్థానిక సిఐ గౌరీ శంకర్ఆధ్వర్యంలో ఎస్ ఐ నరసింహ మూర్తి నేతృత్వంలో గణేషుడు శోభ యాత్ర అల్లూరు జంక్షన్, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, వెంకటేశ్వర థియేటర్, గాంధీ సెంటర్,దూసరపాము, తంటికొండ, వట్టిగడ్డ మీదుగా సింగంపల్లి పెద్ద కాలువలో తల్లి గంగమ్మ ఒడికి తనయుడు గణేశుడిని చేర్చారు. సాంప్రదాయ నృత్యాలతో, చిన్నారులు డాన్సులు ఆ కట్టుకున్నాయి. ఎస్సై నరసింహమూర్తి, మండలటిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, పెదిరెడ్ల సత్తిబాబు, మల్లి రెడ్డి గోవిందు, బొండపల్లి వాసు, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జి, నక్కా అప్పారావు, గంగబాబు, పోలీస్ సిబ్బంది, కమిటీ కుర్రోలు గణేష్ యూత్, గ్రామస్తులు మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వినాయక చవితి ని పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ పక్కన పురోహితులు వేద మంత్రాలతో గణేశుడిని నిలబెట్టడం జరిగింది. స్థానిక ఎస్ఐ ఎల్ నరసింహ మూర్తి దంపతులు పీటల మీద కూర్చుని స్వామి వారికి పూజలు నిర్వహించారు. 9వ రోజు గురువారంరాత్రి గణపతి కి ప్రసాదంగా ఉంచిన రెండు లడ్డులను ఎస్సై నరసింహమూర్తి, గొల్లపూడి పెద్దిరాజుఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. పెద్ద లడ్డును గ్రామానికి చెందిన వ్యాపారిపెదిరెడ్ల వీర రాఘవ 15,100 కు వేలం పాటలో గణేశుడు ప్రసాదం లడ్డుని దక్కించుకోగా, చిన్న లడ్డు ప్రసాదం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ చింతలపూడి వెంకటరమణ రూ 5000 కు దక్కించుకున్నారు. వీరిని ఎస్ ఐ నరసింహమూర్తి, పెద్దిరాజు, గ్రామ పెద్దలు అభినందించారు.

## అధిక లోడుతో ఇసుక రవాణా వాహనాలపై

# కఠిన చర్యలు తప్పవు

– ప్రజలు కూడా బాధ్యత వహించి సమాచారం ఇవ్వాలి– కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి నగరంలో వివిధ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న సమయంలో లాలా చెరువు వైపు వెళ్తున్న రహదారిలో టార్పాలిన్ లేకుండా, అధిక లోడుతో నిలిపి ఉన్న ఏపీ 13 యూ హెచ్ 9369 వాహనం తన దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ఇసుక అధిక లోడుతో లారీ నడపవద్దని పలుమార్లు సూచించాం. అయినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవు. ఇసుక రవాణా విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలి. వాహనంపై టార్పాలిన్ కప్పడం తప్పనిసరి. అధికారులు ఎంత అవగాహన కల్పించినా కొందరు ఉల్లంఘనలకు పాల్పడటం విచారకరం" అని తెలిపారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యత వహించాలని కలెక్టర్ సూచించారు. "ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే అధికారులు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కలెక్టర్, జిల్లా రవాణా అధికారి సురేష్‌కు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఏపీ 13 యూ హెచ్ 9369 వాహనం పై చర్యలు ప్రారంభించామని, అలాగే ఇసుక అధిక లోడుతో రవాణా చేసిన రెండు లారీలను బుక్ చేసి రూ. 1,29,000/- ల అపరాధ రుసుము వేసినట్లు జిల్లా రవాణా అధికారి తెలిపారు. "ఇకపై ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే తప్పనిసరిగా చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రభుత్వం మార్గదర్శకాలు అమలు చేయడంలో అధికారులు కఠినంగా వ్యవహరిస్తారు. ప్రజలు కూడా బాధ్యత వహించాలి" అని కలెక్టర్ పి. ప్రశాంతి హెచ్చరించారు.

## మల్లేపల్లి వినాయక మండపాన్ని దర్శించుకున్న తుమ్మలపల్లి



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** వినాయక నవరాత్రుల సందర్భంగా గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో మల్లేపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక మండపాన్ని జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ దర్శించుకున్నారు. అనంతరం వినాయక మండపం దగ్గర జరిగిన అన్నసమారాధన సందర్భంగా పాల్గొని స్వామివారి ఆశీర్వచనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామకుర్తి నరసింహం, గణేష్, మాదారపు వీరబాబు, శ్రీను, బుజ్జి, మల్లేపల్లి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

# దళితులపై దాడి ఘటనపై నిష్పక్షపాత విచారణ జరగాలి

– మాల మహానాడు (నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ రాక్స్) ఆర్.ఎస్ రత్నాకర్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం మండలం బి.కొత్తూరు గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా దళితులపై జరిగిన దాడి ఘటనపై నిష్పక్షపాత విచారణ జరగాలని మాల మహానాడు (నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ రాక్స్) ఆర్ఎస్ రత్నాకర్ డిమాండ్ చేశారు. పిఠాపురం మండలం బి. కొత్తూరు గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా రెండు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగి కొట్లాటకు దారితీసింది. ఈ ఘటనలో దళిత సామాజిక వర్గానికి చెందిన వారు గాయపడంపై తీవ్ర దుమారం చెలరేగింది. ఇరుపక్షాలు పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ను చేరుకుని పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న మాల మహానాడు (నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ రాక్స్) ఆర్ఎస్ రత్నాకర్ శుక్రవారం పిఠాపురం తన అనుచరులతో కలిసి రూరల్ పోలీస్ స్టేషన్ కి చేరుకున్నారు. బాధితులు మరియు గాయాల పాలైన వారి నుండి ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ రత్నాకర్ మీడియాతో మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా పిఠాపురం మండలం బి. కొత్తూరు గ్రామంలో జరిగిన ఘర్షణలో దళిత సోదరులు గాయాలు పాలు కావడం ఆవేదన కలిగించిందన్నారు. జరిగిన ఘటనపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో తాను మాట్లాడడం జరిగిందని, ఇది రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ అని, జరిగిన ఘర్షణలో ఇరు వర్గాలలోను దళితులు ఉన్నారని, వారు గాయపడిన మాట కూడా వాస్తవమేనని, ఇది కులాల మధ్య ఘర్షణ ఏమాత్రం కాదన్నారని తెలిపారు. పిఠాపురం రూరల్ ఎస్సై జాన్ భాషా కలిసి బాధితులకు న్యాయం చేయాలని కోరడం జరిగిందన్నారు. ఇప్పటికైనా దళిత సోదరులు ఏ విధంగా నష్టపోతున్నారో ఆలోచించుకోవాలని, దళితులను దెబ్బతీసే విధంగా జరిగే ఇటువంటి ఘటనలపై ఆచితూచి వ్యవహరించాలని, ఇరువైపులా నష్టపోయేది మనమే నన్న విషయాన్ని ప్రతి ఒక్క దళిత సోదరుడు గమనించాలని కోరారు. జరిగిన ఘటనపై నిష్పక్షపాత విచారణ చేపట్టాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## 'సూర్య' తెలుగు రాష్ట్రాల బ్యూరోల సమావేశం







**కాకినాడ/హైదరాబాద్, మేజర్ న్యూస్ :** ప్రముఖ తెలుగు దినపత్రిక 'సూర్య' ఉభయ తెలుగు రాష్ట్రాల బ్యూరోల సమావేశం శుక్రవారం హెడ్ ఆఫీసులో జరిగింది. ఎండి నూకారపు సూర్య ప్రకాష్‌రావు నేతృత్వంలో నిర్వహించిన ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన బ్యూరోలు హాజరయ్యారు. సుమారు 4 గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను ఎండి సూర్య ప్రకాష్‌రావు తెలియజేశారు. త్వరలో సూర్య టివి ఛానల్‌తోపాటు డిజిటల్ రంగంలో అడుగుపెట్టడం జరుగుతుం దన్నారు. కావున మీ మీ ప్రాంతాలలోని సూర్య రిపోర్టర్లు అందరూ మరింత ఉత్సాహవంతంగా పనిచేసి, డిజిటల్ రంగంలో కూడా సూర్య విజయవంతంగా ముందుకు సాగేలా కృషి చేయాలని సూచించారు.

## గడువులోగా పనులు పూర్తిచేయాలి

– నగరంలో వివిధ పనుల పరిశీలన – కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్, కమిషనర్ పి. ప్రశాంతి శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రాజమహేంద్రవరం నగరంలోని పద్మావతి నగర్, హుకుంపేట ప్రాంతాలను సందర్శించారు. ముందుగా పద్మావతి నగర్ పార్కును పరిశీలించిన కలెక్టర్, అక్కడ ఉన్న స్విమ్మింగ్ పూల్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పూల్ వద్ద "ఇంశీం ఎ ఇంశీతెం" సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే నేషనల్ హైవే వైపున లైటింగ్ నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. తదుపరి హుకుంపేటలో నిర్మాణంలో ఉన్న 50.6 మీణ సివరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించారు. ఈ పనులను డిసెంబర్ నాటికల్లా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ – "పట్టణంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనిని సమయానికి పూర్తి చేసి, ప్రజలకు నాణ్యమైన సౌకర్యాలు అందించడమే లక్ష్యం. అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో మరింత వేగంగా పనులు ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఎస్ఈ (ఇంఛార్జి) రీటా, డిఈ లోవరాజుతో పాటు ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ "రవీంద్ర "కి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఇసిఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న "రవీంద్ర పిల్లి "అస్సాంలో గల ఎన్ ఐ టి సిల్చార్ నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఐటి సిల్చార్‌లో ఇ సి ఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డా. తృప్తి గోయల్ నేతృత్వంలో డా .ఆర్.మురుగన్ సహకారంతో రవీంద్ర పిల్లి సమర్పించిన "థీసిస్ శీర్షిక: లివరేజింగ్ డీప్ లెర్నింగ్ టు ఎస్టాబ్లిష్ ది బ్రెయిన్ ఏజ్ గ్యాప్ యాజ్ ఎ క్రిటికల్ డయాగ్నొస్టిక్ బయోమార్కర్ ఫర్ న్యూరోలాజికల్ డిజార్డర్" అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డా. రవీంద్ర పిల్లి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ . డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్. ప్రో. ఎం.బి. శ్రీనివాస్. ప్రో. వైస్ ఛాన్సలర్ డా. ఎస్. రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా. రవి తంగజన్, రిజిస్ట్రార్ డా. జి.సురేష్, ఇ సి ఇ విభాగాధిపతి. డా. జి.శ్రీదేవి మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది డా." రవీంద్ర పిల్లి" కు అభినందనలు తెలిపారు.

# భీమా ద్వారా ధీమా కరువు

– కోట్లు కొల్లగొట్టేందుకు కూటమి కుట్ర పన్నుతుంది : జమ్మలమడక



కాకినాడ, మేజర్ న్యూస్ : పేద ప్రజలకి అందుతున్న ఆరోగ్యశ్రీ వైద్యాన్ని భీమా (ఇన్సూరెన్స్) కంపెనీలకు అప్పగించి ప్రజల ఆరోగ్య రక్షణలో ధీమా లేకుండా చేశారని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రభుత్వ ఆధీనం నుండి ప్రైవేటు భీమా సంస్థల హస్త గతం చేయడం పట్ల నాగమణి స్వగృహంలో విలేకరుల సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకాన్ని భీమా సంస్థలకు అందజేయడం ద్వారా కోట్ల రూపాయలు కొల్లగొట్టాలని కూటమి ప్రభుత్వం కుట్ర పన్నడం బాధాకరమన్నారు. ఎంతోమంది పేద ప్రజల ప్రాణాలకు సంజీవనిగా మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన ఆరోగ్య శ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం పర్సంటేజ్‌లకు ఆశపడి నిర్వీర్యం చేయబోతున్నారని నాగమణి విమర్శించారు. ఇన్సూరెన్స్ ద్వారా అంటే ప్రజల ఆరోగ్యానికి భరోసా ఉండదన్నారు. అదే ట్రస్ట్ ద్వారా జరిగితే ఖచ్చితమైన భరోసా ఉంటుందని, ఎందుకంటే ఇన్సూరెన్స్ కంపెనీ అండర్‌లో 24×7 డాక్టర్ టీమ్ పని చేస్తూ వారు ఐడెంటిటీ చేస్తేనే రికమెండ్ చేస్తారని తెలిపారు. అలాగే ప్రైవేట్ దయాగ్నసిస్ సెంటర్స్ అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలోకి వెళ్తాయని తెలిపారు. రేషన్ కార్డు సివిల్ సప్లయిస్ ద్వారా జారీ చేసిన వాటి ద్వారా దుర్వినియోగం అవుతుందని తెలిపారు. ఎందుకంటే టిపిఏ (థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేషన్) ద్వారా చాలా అవకతవకలు జరుగుతాయి. గవర్నమెంట్ కంట్రోల్ పోతుందనీ, అందువల్ల సేవలకు అంతరాయం జరుగుతుందని నాగమణి తెలిపారు. అత్యవసర సమయంలో ఉన్న రోగులు కూడా సేవలను పొందలేకపోతారని నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వం ఇన్సూరెన్స్ హైబ్రిడ్ మోడల్ ద్వారా అనగా సెంట్రల్ గవర్నమెంట్ మరియు స్టేట్ గవర్నమెంట్ కలిపి 5 లక్షల రూపాయల వరకు ఇన్సూరెన్స్ పద్ధతిలో 25 లక్షలు రూపాయలు వరకు ట్రస్ట్ ద్వారా అందిస్తారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి నేరుగా ట్రస్ట్ మోడల్ ద్వారా కరోనా సమయంలో 25లక్షల వరకు పెంచి పేద, మధ్య తరగతి వారికి 3,257 జబ్బులకు నేరుగానే వైద్యం అందించారని నాగమణి తెలిపారు. ఇన్సూరెన్స్ వారి ప్రమేయం లేకుండా ప్రభుత్వ ఇన్సూరెన్స్ కంపెనీలు నాలుగు ఉన్నాయన్నారు. వీటిని టెండర్స్ ద్వారా పిలుస్తారని, ఆంధ్రప్రదేశ్ లో లెక్క ప్రకారం ఒక కోటి అరవై తొమ్మిది లక్షల కుటుంబాలు ఉన్నాయన్నారు. సరాసరిన ఏడాదికి రూ.2,500 కోట్లు కేటాయించాల్సి వస్తుంది అన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలు సేవ చేయడానికి రావనీ, సేవలు చేయాల్సిన ప్రభుత్వమే ఆరోగ్యశ్రీని ప్రైవేటుపరం చేస్తుంటే ఇక సేవలు అర్ధమేంటని నాగమణి ప్రశ్నించారు. ఇన్సూరెన్స్ కంపెనీలు నష్టపోకుండా ఇన్సూరెన్స్ ప్రీమియం సంవత్సరానికి సరిపడే 2,500 కోట్లను ఇతర దేశాలకు రీఇన్సూరెన్స్ చేసి వారు జాగ్రత్తగా ఉంటారన్నారు. కానీ ప్రజల ఆరోగ్యానికి మాత్రం భద్రత ఉండదు అన్నారు. అలాగే సంవత్సరంలో మిగిలిన ప్రీమియంను కూడా ప్రభుత్వానికి తిరిగి ఇవ్వకుండా స్వాహా చేస్తారని తెలిపారు. ప్రభుత్వం కమిషన్‌గా తీసుకునే ఎనిమిది వందల కోట్లను ప్రజలకు ఉపయోగపడే విధంగా చేస్తే ప్రభుత్వ హాస్పిటల్స్ –వాటి పరికరాలు కొనేందుకు వెచ్చిస్తే ప్రజలకు ఉపయోగ పడుతుందనీ, కానీ కూటమి నాయకుల బాగు కోసమే కాని, ప్రజల ప్రజలు ఆరోగ్యం బాగు చేయాలని ఆలోచన ఈ ప్రభుత్వానికి లేకుండా పోతుందని నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. పిపిపి పద్ధతి ద్వారా ఇప్పుడు ప్రైవేటు మెడికల్ కళాశాలలో అభివృద్ధి చేస్తామని కోటను ప్రభుత్వం హామీ ఇస్తున్నారు. కానీ పిపి అనగా పిచ్చికి పరాకాష్ట పద్ధతి అని విమర్శించారు.

# వెంకన్నను దర్శించుకున్న రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, వెనుకబడిన వర్గాల బీసీ సంక్షేమశాఖ చైర్మన్ రెడ్డి అనంతకుమారి దంపతులు శుక్రవారం స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం పండితులు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, కూటమి నాయకులు, కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు లు స్వామివారి చిత్రపటం అందజేశారు.

# ఉత్తమ సమాజాన్ని నిర్మించే బాధ్యత ఉపాధ్యాయులదే





– సర్వేపల్లి స్ఫూర్తి, ఆశయాలు అనుసరణీయం
– పలువురు ఉపాధ్యాయులను సన్మానించిన
కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం

రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : సమ సమాజ నిర్మాణ స్థాపన ఉపాధ్యాయులతోనే సాధ్యమని, వారి కృషితోనే మెరుగైన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, ఆ కోవలో ఎనలేని సేవలు అందించిన మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిర స్మరణీయమని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం పట్టణంలోని ఉమ్మడితెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారంటీచర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా దుస్సాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేసి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ సమాజానికి చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. దేశ చరిత్రలో సర్వేపల్లి చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని కొనియాడారు. ఉపాధ్యాయునిగా ఆయన దేశానికి చేసిన సేవలు అమూల్యమని కీర్తించారు. సర్వేపల్లి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ కే పి పి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్ మాట్లాడుతూ టీచర్లపై ఉన్న గౌరవం, మక్కువతో ఉపాధ్యాయులను గౌరవించి సన్మానించడం పట్ల మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, కూటమి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మెరుగైన విద్యా బోధనకు, మెరుగైన సమాజం కోసం తమ వంతు పాత్ర పోషిస్తామని ముక్తకంఠంతో వెల్లడించారు. టీచర్స్ పట్ల, విద్యావ్యవస్థ పట్ల మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం చూపిస్తున్న ఆసక్తి, సహకారం, తోడ్పాటు పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షులు వుండవిల్లి శివ, కడియాల రాఘవన్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, మేడిశెట్టి సూర్యనారాయణ, ఎంఈఓలుతాడి వీరరాఘవరెడ్డి, ఏనాగరాజు, పలువురు ఉపాధ్యాయులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నసంతర్పణకు తరలివచ్చిన భక్త జనం

– కిటకిటలాడిన అవంతీనగర్ కాలనీ
– ముఖ్య అతిథులుగా విచ్చేసిన సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ, జనసేన నాయకులు మాదారపు తాతాజీ, సలాది శ్రీనివాసబాబు



కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : అవంతీనగర్‌లో వెలిసిన సిద్ధి, బుద్ధి గణపతి మండపంలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన మహాన్నదానం కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. మధ్యాహ్నం 12 గంటల నుంచే మండపం వద్ద ఏర్పాటుచేసిన భోజనాల వద్దకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఒక దశలో మూడు కౌంటర్లు ఏర్పాటుచేసినా సరిపోలేదు. అంత కిటకిటలాడింది. మిట్టమధ్యాహ్నం మండే ఎండలను సైతం లెక్కచేయకుండా భక్తులు తరలివచ్చి గణపతి మండపంలో మహాన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. అంతేకాదు కార్యక్రమాన్ని మహా విజయవంతం చేశారు. అవంతీనగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవ కమిటీ నిర్వహణలో మహా అన్న సంతర్పణ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. రకరకాల పసందైన వంటకాలతో మహాన్నదానం జరిగింది. గుత్తి వంకాయ కూర, బంగాళదుంప కూర, దొండకాయ వేపుడు, బూరె, జిలేబి, తీపి బూంది, సాంబారు, పప్పు, పచ్చడి, పులిహోర ఇలా ఒకటి కాదు రకరకాల నోరూరించే వంటకాలతో మహాన్నదానం అత్యద్భుతంగా సాగింది. మహాన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిమ్మాపురం పంచాయతీ సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ, జనసేన నాయకులు మాదారపు తాతాజీ, సలాది శ్రీనివాసబాబు హాజరయ్యారు. పట్టు కండువాలతో ముగ్గురిని ఉత్సవ కమిటీ సత్కరించింది. అనంతరం భక్తులకు వారు కూడా వడ్డించి, అనంతరం గణపతి ప్రసాదం తిని, మహాదేవుని ఆశీస్సులు తీసుకుని వెళ్లారు. ఇకపోతే అవంతీనగర్ లో వెలిసిన గణపతి మండపంలో నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. గత ఏడాది మహాన్నదానానికి రెండు వేలమంది వరకు వచ్చారు. ఈసారి రెండు వేల ఐదువందలకు పైనే భక్తులు హాజరవడం విశేషం.

## డాక్టర్ తెల్లం వెంకట్రావుకు సన్మానం

– తమ మద్దతు తెలియజేసిన ఆదివాసి టాప్ టెన్ టీం



ఎటపాక, మేజర్ న్యూస్ : భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావుని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, సుప్రీంకోర్టులో కేసు వేసి ఆదివాసులకు జరుగుతున్న అన్యాయాన్ని ధైర్యంగా ఒక ఆదివాసి ఎమ్మెల్యేగా ముందుకు రావడం మాకు గర్వకారణంగా ఉందని ఈ విషయంలో యావత్తు ఆదివాసి సమాజం రెండు తెలుగు రాష్ట్రాల ఆదివాసి ప్రజలు మీకు అండగా ఉంటారని తెలియజేస్తూ ఎమ్మెల్యేని సాలువతో సన్మానించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసీల జోలికి వస్తే సహించేది లేదన్నారు. ఏ కమిషన్, కమిటీల ప్రకారం మీరు గిరిజనులుగా గుర్తింపబడ్డారో కోర్టులో తెలపాలని, అంతేగాని మాకు రాజకీయ బలం, ఆర్థిక బలం, జన బలం ఉందని విర్రవీగితే సహించేది లేదని హెచ్చరించారు. ఆదివాసులకు అండగా ఉన్న మా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుని మీకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆదివాసి టాప్ టెన్ నాయకులు బడిసే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లంబాడీలు ముమ్మాటికి ఆదివాసులు కారని, వారు ఇతర రాష్ట్రం నుండి వలస వచ్చి ఆదివాసులకు దక్కవలసిన రిజర్వేషన్ ఫలాలను దోచుకుంటున్నారని, వారిని ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు గ్రామస్థాయి నుండి ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను, ఆదివాసి సంక్షేమ పరిషత్తు రాష్ట్ర నాయకులు కూర నాగేశ్వరావు, టాప్ టెన్ టీం నాయకులు కంగాల కోటేశ్వరావు, పూనెం శ్రీకాంత్, తుర్రం అర్జున్, ఎస్. వెంకటేష్, సరియం వీరు, కుంజ రమేష్, కాక రవి, కాక సమ్మీ పాల్గొన్నారు.